# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 19, ఏప్రిల్ 2023 8 పేజీలు


## సంజీవయ్య కాలనీలో
## అదనపు కలెక్టర్ పర్యటన



8లో...

కాలనీలో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 30



## బోర్డులకే పరిమితమై, క్రీడలకు ఆస్కారమివ్వని
# క్రీడా ప్రాంగణాలు






2లో..

- ఓట్ల రాజకీయానికి ప్రజాధనం వృధా...
- చాలా చోట్ల స్కూళ్లలోనే ఏర్పాటు...
- నిరుపయోగమై, అలంకార ప్రాయంగా మిగిలిన దుస్థితి...
- పూర్తి అవగాహన లోపం, వాటి ఊసే ఎత్తని అధికారులు...

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం యువతను క్రీడల్లో ప్రోత్సహించే దిశగా గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పనికి ఆహార పథకం నిధులతో ఎంతో ఆర్భాటంగా మొదలుపెట్టి, వాటి సంరక్షణను మరిచారు. భూమిని గుర్తించే క్రమంలోనే పూర్తి అవగాహనా లోపంతో చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా ప్రదేశాల్లో ఊరికి దూరంగా గుట్టల పై పంట పొలాల ప్రక్కన వీటిని ఏర్పాటు చేశారు.

## గురుకుల' ఉద్యోగాల దరఖాస్తుల
# స్వీకరణ ప్రారంభం



2లో..

దరఖాస్తుదారులకు ఓటీఆర్ తప్పనిసరి
9231 ఉద్యోగాల భర్తీ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి రాష్ట్రంలో గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఈ విద్యాలయాలు ఒక వరం. అందరికీ ఈ పాఠశాలల్లో చేరే అవకాశం దొరకదు. ప్రవేశ పరీక్ష రాసి ప్రతిభ కనబర్చి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకే గురుకుల పాఠశాలల్లో సీట్లు లభిస్తాయి. ప్రస్తుతం 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు కొన్ని గురుకుల పాఠశాలలు, ఇంటర్మీడియెట్ వరకు మరికొన్ని పాఠశాలలు ఉన్నాయి. గురుకుల డిగ్రీ కళాశాలలు కూడా ఏర్పాటు చేశారు. లక్షలాది మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే కల్పిస్తుంది. కరిక్యులర్, కోకరిక్యులర్ కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా నాణ్యమైన విద్యనందించేందుకు అర్హులైన ఉపాధ్యాయులను నియమిస్తుంది.




వివరాలు 2లో..

## గుట్టుగా గుట్కా దందా
# విఫలమైన నిఘా వ్యవస్థలు

- కిరాణ కొట్టలో, పాన్ టేలాల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు
- లింగ బేధం లేకుండా దీన్ని ఉపయోగిస్తున్న వైనం
- సమాజాన్ని పట్టి పీడిస్తున్న వ్యసనాలలో ఇది ఒకటి. ఈ రుగ్మతను ఎదుర్కోవడం ఎలా?

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

నిషేధిత గుట్కా వ్యాపారం ఉమ్మడి జిల్లాలోని జిల్లా కేంద్రాలలో ఈ వ్యాపారం గుట్టుగా సాగుతోంది.




## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు
# మంజూరు చేయాలి

2లో..

-టీడబ్ల్యుజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు తోట్ల మల్లేష్, గోపతి సత్తయ్య

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు డిమాండ్ చేశారు.

# గురుకుల ఉద్యోగాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :**

పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి రాష్ట్రంలో గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఈ విదా ్యలయాలు ఒక వరం. అందరికీ ఈ పాఠశాలల్లో చేరే అవకాశం దొరకదు. ప్రవేశ పరీక్ష రాసి ప్రతిభ కనబర్చి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకే గురుకుల పాఠశాలల్లో సీట్లు లభిస్తాయి. ప్రస్తుతం 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు కొన్ని గురుకుల పాఠశాలలు, ఇంటర్మీడియెట్ వరకు మరికొన్ని పాఠశాలలు ఉన్నాయి. గురుకుల డిగ్రీ కళాశాలలు కూడా ఏర్పాటు చేశారు. లక్షలాది మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత ్వమే కల్పిస్తుంది. కరిక్యులర్, కోకరిక్యులర్ కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా నాణ్యమైన విద్యనందించేందుకు అర్హులైన ఉపాధ్యాయులను నియమిస్తుంది. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. విద్యార్థులకు చదువు చెప్పడంతో పాటు వారి బాగోగులను కూడా చేసుకునే భ్యాద్యత విద్యార్థులపైనే ఉంది. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నాణ్యమైన విద్యనందించడంతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియెట్లో మంచి ఫలితాలు కూడా సాధిస్తుండడంతో గురుకుల పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. సీట్ల కోసం క్యూ కడుతున్నారు. గురుకులాల్లో సీటు దొరకడమంటే ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. 1984లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు. సొసైటీని ఏర్పాటు చేసి స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికై ఆయన ఈ పాఠశాలలను ఏర్పాటు చేసి అందరి మన్ననలను పొందారు. నాటి నుండి విద్యార్థుల అవసరాల మేరకు ప్రతి ఏటా గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచుతూ వచ్చారు. అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం పాఠశాలల, విద్యార్థుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 17న ప్రారంభమైంది. గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలో ్ల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయగా అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో ధరఖాస్తులు చేస్తున్నారు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు(టిఆర్ఈఐఆర్బి) ధరఖాస్తులు చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో ఈ నెల 17న ధరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. 9231 ఉద్యోగాల భర్తీకి ఈ నెల 5న ప్రభుత్వం 9 నోటిఫికేషన్లు జారీ చేసింది. సోషల్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీల పరిధిలో గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నారు. వీటి పరిధిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పోస్టుల వివరాలు, ధరఖాస్తుల ప్ర క్రియ, అర్హతలు తదితర అంశాలు టిఆర్ఈఐఆర్బి వెబ్సైట్లో ఉంచారు. ధరఖాస్తులు చేసుకునే అభ్యర్థులకు ఓటిఆర్(వన్ టైమ్ రిజిస్ట్రేషన్) తప్పనిసరి అని బోర్డు పేర్కొంది. అభ్యర్థులు ఓటిఆర్ నమోదు చేసుకున్న తరువాతే ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవైపు ధరఖాస్తులు మరో వైపు ఓటిఆర్ చేస్తుండడంతో సర్వర్పై ఒత్తిడి అధికమైంది. దీంతో వెబ్పేజి తెరుచుకోక జాప్యం జరుగుతుందని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో సాంకేతిక సమస్యలు తొలగుతాయని అధికారులు అంటున్నారు. ఉద్యోగాలకు ధరఖాస్తులు చేసుకునే జనరల్ అభ్యర్థులు రూ. 1200, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యుఎస్, దివ్యాంగుల అభ్యర్థులు ఒక్కొక్క ధరఖాస్తు ఫీజు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది. ఆన్లైన్ ధరఖాస్తులు చేయడంతో సాంకేతిక సమస్యలు తలెత్తితే బోర్డు హెల్ప్డెస్క్ నెంబర్ను సంప్రదించవచ్చు. అంతే కాకుండా బోర్డు హెల్ప్లైన్కు లిఖితపూర్వకంగా ఫిర్యాధు చేయవచ్చని బోర్డు అధికారులు అంటున్నారు. ఇదిలా ఉండగా మరికొన్ని పోస్టులకు ఈ నెల 24న ధరఖాస్తులు చేసుకునే ప్రక్రియ ప్రారంభం కానుంది. 2018లో గురుకులాల్లో పోస్టుల భర్తీకి నోటిఫి కేషన్లు జారీ చేశారు. నాలుగు స ంవత్స రాల తరువాత తిరిగి నోటిఫికేషన్లు జారీ చేసింది ప్రభుత్వం. ప్రస్తుతం జారీ చేసిన నోటిఫి కేషన్లలో లైబ్రరీ, ఫిజికల్ డైరెక్టర్స్, జూనియర్ లెక్చరర్స్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్, డ్రాయింగ్, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల పోస్టులను భర్తీ చేయనున్నారు. ధరఖాస్తులు చేసుకునే ప్రక్రియ ప్రారంభం కావడంతో అభ్యర్థులు ప్రిపరేషన్పై దృష్టిసారించారు. కోచింగ్లకు వెళ్తున్నారు. ఎలాగైనా ఉద్యోగాలు సాధించాలనే పట్టుదలతో అభ ్యర్థులు ఉన్నారు.

## బోర్డులకే పరిమితమై, క్రీడలకు ఆస్కారమివ్వని, క్రీడాప్రాంగణాలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** తెలంగాణ ప్రభుత్వం యువతను క్రీడల్లో ప్రోత్స హించే దిశగా గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పనికి ఆహార పథకం నిధులతో ఎంతో ఆర్భాటంగా మొదలుపెట్టి, వాటి సంరక్షణను మరిచారు. భూమిని గుర్తించే క్రమంలోనే పూర్తి అవగాహనా లోపంతో చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా ప్రదేశాల్లో ఊరికి దూరంగా గుట్టల పై పంట పొలాల ప్రక్కన వీటిని ఏర్పాటు చేశారు. ఒక ఎకరం భూమిలో అన్ని సౌకర్యాలతో, ఖో,ఖో కబడ్డీ,




వాలీబాల్, లాంగ్ జంప్ వంటి కోర్టులతో క్రీడా ప్రాంగణాల చుట్టూ ఆహ్లాదకరంగా ఉండేందుకు, వేప, బాదం, చింత, గుల్ మెహర్ సిస్సు, కానుగ, తంగేడు చెట్లను పచ్చదనం కోసం నాటుతామని, ఫౌంటెన్లు ఏర్పాటు చేస్తామని, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని, హామీలను గుప్పించారు. కానీ చాలా గ్రామాల్లో అవి కార్యరూపం దాల్చలేదు. సౌకర్యాలు కల్పించకపోవడంతో అన్ని నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో ఊరికి దూరంగా ఉండటంతో వాటిని ఎవరు ఉపయోగించే పరిస్థితిలో లేవు, క్రీడా ప్రాంగణాలు జంతువులకు ఆవాసాలుగా, పిచ్చి మొక్కలు పెరిగి బురదమయంగా మారి, వాటిల్లోకి వెళ్లడానికి వీలు లేకుండా ఉన్నాయి.

**---వసతులు లేవు, పరికరాలు లేవు శిక్షకులు లేరు...**

క్రీడా ప్రాంగణాలు ఉన్నచోట సరైన శిక్షకులు లేక, క్రీడా పరికరాలు లేక వెలవెలబోతున్నాయి. ఏ ఒక్క క్రీడాకారుడు కూడా అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది. సర్కారు అనాలోచితం నిర్ణయం అధికారుల నిర్లక్ష్యం వల్లే ఉమ్మడి జిల్లాలో ప్రాంగణాల పేరిట కోట్ల రూపాయలు వృధా అయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. బోర్డులు పెట్టి ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆరోపిస్తున్నారు. నాయకులు, అధికారులు ఇప్పటికైనా వాటి పై దృష్టి సారించి ఉపయోగంలోకి తీసుకువచ్చి యువతలో క్రీడా




నైపుణ్యాన్ని పెంచేందుకు ఉపయోగిస్తారని ఆశిద్దాం...

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బుగ్గారం,ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో బుగ్గారం, మద్దునూర్, సిరికొండ గ్రామాలలో మంగళవారం రోజున వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్రెడ్డి,బుగ్గారం మండలం ఎంపిపి భాదినేని రాజమణి,జెడ్పిటిసి బాదినేని రాజేంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్ ఎ క్వింటాల్కు రూ. 2060/-,సాధారణ రకంకు రూ. 2040/- పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్,వైస్ ఎంపిపి జోగినపెల్లి సుచేందర్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాండ్ర సత్యనారా యణరావు, సర్పంచ్లు మూల సుమలత, చెన్నమల్ల దివ్య, బత్తుల తిరుపతి,ఎంపిటిసి గాలిపెల్లి మహేష్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రెహమాన్, సంఘ డైరెక్టర్లు పేరుమండ్ల ఎల్లాగౌడ్,నూర లక్ష్మి, దాసరి లచ్చయ్య,దేవి పోచయ్య, నోముల చుక్కారెడ్డి, కొండపల్లి సుధాకర్ రావు, రూపు రమేష్,గడ్డం భాస్కర్రెడ్డి, బుగ్గారం మండల డిప్యూటీ తహశీల్దార్ పరుకుషం శ్రీకాంత్, ఎఇవోలు, పిఎసిఎస్,సిఇవో అయ్యోరి రాజేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త




**మొదటిపేజి తరువాయి :** అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు డిమాండ్ చేశారు. జర్నలిస్టలకు ఇండ్ల సాధన కోసం మంగళవారం టీడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్లు ఆయా యాజమాన్యాలు ఇచ్చే చాలీ చాలని వేతనాలతో దర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. కనీసం ఇండ్లు కూడా లేక అద్దె కట్టలేని పరిస్థితుల్లో జర్నలిస్టలున్నారన్నారు. జర్నలిస్ట్లకు ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తెలంగాణ ఏర్పడ్డాక జర్నలిస్ట్లకు మొండి చేయి చూపిందన్నారు. ఇతర జిల్లాలలో ఇప్పటికే ఇళ్ళ స్థలాలు కేటాయించింది కానీ మంచిర్యాల జిల్లాలో అటువంటి చర్యలు కానరావడం లేదన్నారు. ఈ సమస్యలపై దశల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము, మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం, రాబోవు రోజుల్లో రిలే నిరాహార దాక్షలు చేపాడతామని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి అర్హులైన జర్నలిస్ట్లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సాగర్, మధుసూదన్,లక్ష్మణ్, జాడి వెంకట్, శ్రీనివాస్, రాజ బానయ్య, భవిష్యత్లు పాల్గొన్నారు.

## గుట్టుగా గుట్కా దందా విఫలమైన నిఘా వ్యవస్థలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుట్కాల నిషేధం అమలు చేస్తున్నప్పటికి కొందరు అక్రమార్కులు మాఫియాను తలపించే విధంగా గుట్కా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి దొడ్డి దారిన దిగుమతి చేసుకుంటూ, మాఫియా ఎత్తులు వేస్తూ నిషేధిత గుట్కాను కిరాణా షాపులకు చేరవేస్తున్నారు. విజిలేన్సు అధికారులు, పోలీసులు అక్కడక్కడా దాడులు చేసి పట్టుకున్నప్పటికి..వ్యాపారాన్ని అదుపు చేయలేకపోతున్నారు. నగర శివారులే అడ్డాలుగా ఈ వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. కొందరు వ్యాపారులు తమ ఇళ్లనే స్థావరాలుగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారు. ఎక్కువగా మధ్యతరగతి ప్రజలు, రోజువారీ కూలీలు, హైవే డ్రైవర్స్, అలవాటునే ఆసరాగా చేసుకొని ధరలను నాలుగింతలుగా అధికం చేసి అందినకాడికి దండుకుంటున్నారు.

**---ఉమ్మడి జిల్లా నలుమూలలు విస్తరించారు...**

పట్టణానికి చివరలో రహస్యంగా స్థావరాలు ఏర్పాటు చేసుకొని నగరమంతా వ్యాపారం విస్తరించారనే సమాచారం. వాస్తవానికి ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2013 జనవరి 9 తేదీ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం గుట్కా, పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించింది. గుట్కాలు విక్రయించడం చట్టరీత్యానేరం. వీటి వినియోగం ద్వారా గొంతు క్యాన్సర్ బారిన పడుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఈ నిషేధం ఎక్కడ కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో, జిల్లా కేంద్రంలో బహిరంగంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. కానీ ఇవేవీ అధికారులకు కనిపించకపోవడం విచారకరం.

**--తూతూ మంత్రంగానే దాడులు**

ప్రభుత్వం గుట్కా నిషేధాన్ని అమలు చేసే బాధ్యతను మూడు శాఖలకు అప్పగించింది. రెవెన్యూ, పోలీసు, ఆహార తనిఖీ అధికారులు సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకోవాల్సి ఉంది. కానీ రెవెన్యూ ఆహార తనిఖీ అధికారులు చోద్యం చూస్తున్నారు. తప్ప అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇకపోతే పోలీసు శాఖ అధికారులు అప్పుడప్పుడు గుట్కా స్థావరాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ దాడులు నామమాత్రంగా జరుగుతున్నాయని, నరకయాతన అనుభవించి చనిపోయిన సంఘటనలు మనం గమనించవచ్చు. వీటిని నమలి ఎక్కడపడితే అక్కడ జనసాంద్రత ఉన్నటువంటి ప్రదేశాలలో ఉమ్మడం వల్ల వైరస్ వ్యాపిస్తుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం గమనింనట్లయితే జనసాంద్రత ఉండే ఏ ప్రదేశంలో చూసిన మనకు ఇది గోచరిస్తుంది.

# చలో ఇందిరాపార్క్‌కు బయల్దేరిన జిల్లా నాయకులు



ఆదిలాబాద్, ప్రభాతవార్త:

నిరుద్యోగుల గోస- అఖిల పక్ష పార్టీల భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చలో ఇందిరా పార్క్‌కు ఆదిలాబాద్ బబహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మంగళవారం బయలుదేరారు. ఈసందర్భంగా జిల్లా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ మాట్లాడారు. 30లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు అఖిల పక్షం ఆధ్వర్యంలో బీఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తోడుండి పోరాడుతారన్నారు. హైదరాబాద్‌కు బయలుదేరిన వారిలో జిల్లా ఇన్‌చార్జి రమేశ్, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి జంగు బాపు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్; కార్యనిర్వాహక కార్యదర్శి పోశెట్టి, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మీనా, నాయకులు సృజన్, సంతోష్, అరవింద్‌లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత బస్సు పాస్

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఉచిత బస్సు పాస్ వికలాంగులకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాకపోతే తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు 40శాతం ఉన్న వారికి పెన్షన్ మంజూరు చేస్తుంది. ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కి ప్రజలు వికలాంగులు విన్నవించుకునేది ఒక్కటే ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల పెన్షన్‌కి అందరికీ సమానంగా వర్తిస్తుంది. బస్సు పాస్ అందరికీ ఇవ్వాలని ఆర్ఎంకి కలెక్టర్‌కి వికలాంగుల తరపున విన్నవించారు. దీనిని మనస్సులో ఉంచుకొని అంగవైకల్యం అంటే ఏ పార్ట్స్ అయినా పని చేయకపోతే వారికి 40శాతం ఉన్న వికలాంగులకు ప్రభుత్వం నుంచి పెన్షన్ వచ్చే వారికి ఈబస్సు పాసులు గానీ ఇతర గవర్నమెంట్ నుంచి ఏవైతే వర్తిస్తాయో వీరందరికి 40శాతం నుంచి 100శాతం వరకు వికలాంగులు ఉన్న వారికి ప్రభుత్వం చేయూతనివ్వాలని ఆర్ఎం, కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు.

# రంజాన్ కానుకల పంపిణీ



లోకేశ్వరం, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజు మాజీ జిల్లా జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్నలు ముస్లిం సోదరులకు రంజాన్ కానులను మంగళవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని, ఇందులో భాగంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకలను లోకేశ్వరం మండల వ్యాప్తంగా 200 మంది ముస్లిం సోదరులకు పంపిణీ చేశామని తెలిపారు. ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, వైస్ ఎంపిపి నారాయణరెడ్డి, సర్పంచ్ వెంకట్‌రావు, సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్, డైరెక్టర్ సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఐకేపీ వీవోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నిరవదిక సమ్మె చేస్తున్నట్లు కొట్నాక్ బారిక్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఐకేపీ ఉద్యోగాస్తులు మాట్లాడుతూ ఇప్పటి వరకు చాలిచాలనంత వేతనంతో వెట్టి చాకిరి చేయించిందని, మహిళ సంఘాలకు క్రియాశీలంగా పని చేస్తున్న వీఓఏలను ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఐకేపీ వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అర్హులైన వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అనిల్ జాదవ్‌కు ఆహ్వానం

నేరడిగొండ,ప్రభాతవార్త:



సొనాల గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈనెల 23న నిర్వహించే అం బేద్కర్ జయంతి ఉత్స వాలకు అనిల్ జాదవ్‌ను ఆహ్వానించేందుకు మంగళవారం మండల కేంద్రానికి వచ్చారు. ఈసందర్భంగా అనిల్ జాదవ్ ఇంటికి వెళ్లి అనిల్‌జాదవ్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈసందర్భంగా అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బత్తుల రమేశ్, భగత్ ప్రవీణ్, కృష్ణపెల్లి ప్రేమ్‌రాజ్, కైలాస్ కృష్ణ, రుష్ల పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు అందించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు
- సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సమాజహితం కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెడపట్ల సురేష్, షేఖ్ మోయిస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వివిధ పత్రికలు, ఛానళ్లలో పని చేస్తున్న జర్నలిస్టులు భారీగా హాజరై సంతకాలు చేసి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక ఎండ్ల నుంచి అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని ఇది వరకే హామీ ఇచ్చిందని వివరించారు. ఇప్పటికైనా నాన్చుడు ధోరణి ప్రదర్శించకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు అందజేయాలని స్పష్టం చేశారు. ఇందుకు సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా మీడియా కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంట వినోద్, సలహాదారుడు దత్తాత్రి, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ రిపోర్టర్ల సంఘం అధ్యక్షుడు రాజేశ్ మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రొడ్డ దేవిదాస్, ఉపాధ్యక్షులు ఎండీ రఫీ, జర్నలిస్టులు దేవేందర్, నరేష్, సుధాకర్, కిరణ్, సుభాష్, గోపి, అభిలాష్, గణేష్‌రెడ్డి, రాజన్న, నవీన్, గాజరి శ్రీకాంత్, మహేశ్, అరుణ్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, అస్మత్, ఖిజరియాపై అమీమషరీఫ్, అశ్వాక్ పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## నవభారత్ వెల్ఫేర్ సొసైటి ద్వారా అనారోగ్య బాధితుడికి ఆర్థికసాయం

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన రాజేశ్వర్ అనే వ్యక్తి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నవభారత్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో రాజేశ్వర్‌కు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం రోజు అందజేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రాజేశ్వర్‌కు అత్యవసర వైద్యసహాయ ఖర్చులకు పది వేల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నవభారత్ వెల్ఫేర్ సొసైటి చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గాను సొసైటి సభ్యులను పలువురు అభినందించారు.

## ఉపాధి కూలీలకు జడ్పిటిసి జానుభాయ్ సేవలు బేష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కడెం పెద్దూర్, కొండుకూర్ గ్రామాల్లో ఉపాధిహామీ కూలీ పనులు చేస్తున్న కూలీలకు బీజేపీ జడ్పిటిసి జానుభాయ్ రమేష్ మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆమె ఉపాధికూలీలకు చేస్తున్న సేవలు బేష్ అని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధికూలీలకు అందుతున్న సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె ఉపాధికూలీలతో కలిసి కొద్దిసేపు కూలీ పనులను చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించేందుకు కృషిచేసిన విషయాన్ని వివరించారు. రాబోయే రోజుల్లో లోకల్ నాయకురాలైన తనకు ఆశీస్సులు అందించాలని కోరారు. ఖానాపూర్ నియోజకవర్గంలో బీజేపిని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఆమెతోపాటు రైతు అధ్యక్షులు రాజేంధర్ హపావత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ముక్కెర గంగాధర్, సోషల్ మీడియా బైరి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:



ఇచ్చోడ మండలంలోని ముఖ్ర(బి) గ్రామంలోని పలు కుటుంబాలను మంగళవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పరామర్శించారు. ముఖ్ర(బి)కి చెందిన నాందేవ్, శ్రీకాంత్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈవిషయం ఎమ్మెల్యే కార్యకర్తల ద్వారా తెలుసుకొని స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఇరు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ మారుతి, రాథోడ్ ప్రవీణ్, తానాజీ, ఈశ్వర్ ఉన్నారు.

# ఆల్ ముస్లిం మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ కానుకల పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



రంజాన్ పండుగను పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు కాంట్రాక్టర్ బస్తిలో ఆల్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఆల్ ముస్లిం మైనారిటీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు చీరలు, సేమియాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ హాజరై పంపిణీ చేశారు. అనంతరం వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆల్ ముస్లిం మైనారిటి వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మధు, దామెర కిరణ్, గురుడ్ల సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు యం.ఎ అజీజ్, రాష్ట్ర అధ్యక్షులు అన్వర్ ఖాన్, పట్టణ అధ్యక్షులు రసూల్ షరీఫ్, ఖ్వాజ మొయినద్దీన్,యం.డి జాఫర్, యూత్ ప్రెసిడెంట్ ఫెరోజ్‌ఖాన్, రషిద్ ఖాన్, అహ్మద్ హుస్సెన్, ఉబ్బు ఉబెద, షాదఫ్ షమీమ్ పాల్గొన్నారు.

# గడ్డం అనిరుద్‌కు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన గడ్డం అనిరుద్(13)కు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది కరీంనగర్‌లోని ఓ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న అనిరుద్ రెండు నెలల క్రితం ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు కోసం మొదటగా ఆన్‌లైన్‌లో స్క్వేర్లను సమయంతో సహా రాసి పంపాడు స్పందించిన నిర్వాహకులు దానిని చూసి ఎంపిక చేసిన అనంతరం వారి ఆధ్వర్యంలో గత నెల 31న ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచాడు టీనేజర్ విభాగంలో 1నుంచి 100 స్క్వేర్లను రెండు నిమిషాల 34 సెకన్ల 12 మిల్లీ సెకన్లలో అత్యంత తొందరగా రాసి ప్రతిభకనబరిచి రికార్డులో చోటు సంపాదించడంతో అనిరుద్ తల్లిదండ్రులు గడ్డం శ్రీనివాస్-సుష్మ ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి గడ్డం శ్రీనివాస్ దండేపల్లి ఎంపీపీగా రాజకీయాల్లో కొనసాగుతుండగా తల్లి సుష్మ వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసీస్టుగా విధులు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా అనిరుద్ మాట్లాడుతూ తన తల్లి తండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతోనే రికార్డు సాధించినట్లు తెలిపాడు.

# విద్యార్థులను సిద్ధం చేస్తున్న ఏకరూప దుస్తులు

జన్నారం, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఏకరూప దుస్తులను సిద్ధం చేస్తున్నట్లు జన్నారం ఎంఇవో విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల కోసం ప్రభుత్వం ముందస్తుగానే గుడ్డను పంపిదని జూన్ 12వ తేదీ నాటికి విద్యార్థుల కొలతల ప్రకారం ఏకరూప దుస్తులను కుట్టించి ఇవ్వాల్సిందిగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కోరినట్లు తెలిపారు. మండలానికి ఇప్పటికిప చేరుకున్న గుడ్డను వివిధ పాఠశాలలకు పంపిణి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్, పోనకల్ పాఠశాలల ప్రధానోపాధ్యయులు జాడి మురళీ, జాజాల శ్రీనివాస్, మనోజ్ దుర్గం శంకరయ్య,, సీఆర్‌పి శేఖర్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్‌నేస్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో యోగ తరగతులు

మందమర్రి, ప్రభాతవార్త

తేదీ 21.04.2023శుక్రవారం నుండి 23.04.2023 ఆదివారం మూడు రోజుల పాటు ఇంటీగ్రేటెడ్ హార్ట్‌ఫుల్‌నేస్ యోగ ప్రోగ్రాం సి.ఇ.ఆర్ క్లబ్ మందమర్రి నందు నిర్వహించబడును. ఈ మూడు రోజు శిక్షణ కార్యక్రమం నందు హార్ట్‌ఫుల్‌నేస్ యోగ గురించి అవగాహన కల్పిస్తూ హార్ట్‌ఫుల్‌నేస్ యోగ నేర్పించబడును కావున ఆసక్తి గల సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు హార్ట్‌ఫుల్ యోగా శిక్షన తర్ఫీదులు పొందగలరు.

## ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

**-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



రంజాన్ సందర్భంగా ప్రార్థనల కోసం ఈద్గాకు వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. షాబ్-ఏ-ఖదర్‌ను పురస్కరించుకొని మంగళవారం ఈద్గా మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. పండగ రోజు ప్రత్యేక ప్రార్థనలు జరిగే సమయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్ వెనుగంటి ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ॥ వేజి బోర్డు పూర్తిగా ఒప్పందం చేయాలని వినతి పత్రం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పురపరిధిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో టిబిజికెఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్ మేకల రాజయ్య, నక్క సురేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం డి.వై.సి.ఎం.ఓ ఉషకి 11వేజి బోర్డు పూర్తిగా ఒప్పందం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పదో వేజ్ బోర్డు కాలపరిమితి ముగిసి 22 నెలలు గడిచిన 2023 జనవరి 3న 19 శాతం ఏజీపీ ఒప్పందం జరిగి నాలుగు నెలలు గడిచిన అలవెన్స్‌పై ఒక స్పష్టత లేకపోవడంతో కార్మికులు అసంతృప్తికి లోనవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సంక్షేమ అధికారి జీదుల శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ నక్క సురేష్, పారామీటర్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్నిచర్ పట్టివేత

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బుగ్గారం నుంచి పోచంపాడుకు అక్రమంగా తరలిస్తున్న ఫర్నిచర్‌ను మంగళవారం ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు.ముందస్తు సమాచారం మేరకు ఎఫ్ఆర్ గణేష్ తనిఖీ చేయగా రూ.లక్ష విలువగల ఫర్నిచర్ పట్టుబడింది. ఈ దాడిలో ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని తర్నం గ్రామ పంచాయతీని మంగళవారం డీఎల్‌పీఓ ధర్మారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ శోభన, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, సర్పంచ్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## పోనకల్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

జన్నారం, ప్రభాతవార్త



పోనకల్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను గౌడ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం రోజున జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ గౌడ కులస్తులు ప్రతి ఇంటి నుండి ఒక బోనం మహిళలు తలపై పెట్టుకొని భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, ముఖ్యసలహదారులు గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి పోడేటి రమేష్, గౌడ కులస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు ఆపాలని రాస్తారోకో

దండేపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కన్నెపల్లి బస్టాండన సమీపంలో రోడ్డు విస్తరణ పనుల సర్వేను భూ నిర్వాసితులు మంగళవారం అడ్డుకున్నారు గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రకారమే రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని భూ నిర్వాసితులు గృహాల యజమానులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. రోడ్డుకు ఉన్న 66ఫీట్‌లోనే నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు విస్తరణ పనులతో భూములు ఇండ్లు కోల్పోతున్నామని రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు. లక్షెట్టిపేట సీఐ కృష్ణారెడ్డి, దండేపల్లి ఎస్ఐ ప్రసాద్, లక్షెట్టిపేట ఎస్ఐ లక్ష్మణ్ చెప్పినా వినకుండా రాస్తారోకో చేశారు. తహసిల్దార్ హనుమందరావు బాధితులకు చెప్పినా వినకుండా ఆందోళన కొనసాగించారు దీంతో సర్వే అధికారులు తిరిగి వెళ్లిపోయారు.

## బెల్లంపల్లి 12వ వార్డులో కంటివెలుగు కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 12వ వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత ఆధ్వర్యంలో కాల్ టెక్స్‌లోని భవాని ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రోజున ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకంను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతా-శ్రీధర్, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, ఇంచార్జి కమీషనర్ ఆకుల వెంకటేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఉచిత పథకాలు కానీ, కంటి వెలుగు పథకంను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు వార్డు నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ అవాటే

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాలను ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోసిని చింతగూడ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ అవాటే అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో బ్యాంక్ మేనేజర్ మేనేజర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో భీమా పథకాలపై ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకానికి 18 నుంచి 50 ఏళ్లలోపు వారు అర్హులని, బ్యాంక్ అకౌంట్ కలిగిన వారందరూ సంవత్సర భీమా ప్రీమియం రూ. 436 చెల్లించాలన్నారు. ఈ భీమా సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణించిన వర్తిస్తుందని,అలాగే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకానికి 18 నుండి 70 ఏళ్ల వయస్సు వారందరూ అర్హులని, సంవత్సర భీమా ప్రీమియం రూ. 20 ఉంటుందని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 2 లక్షలు, పాక్షిక వైకల్యం కలిగితే రూ. లక్ష భీమా వర్తిస్తుందని వివరించారు. ప్రతీ సంవత్సరం ఆటో డెబిట్ ద్వారా ప్రమియం మొత్తం మే 31వ తేదీన బ్యాంక్ ఖాతా నుండి చెల్లింబడుతుందని తెలిపారు. భీమా సంవత్సర కాల పరిమితి జూన్ 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఖాతాదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక క్యాంపులో 25 మందికి పైగా అర్హులైన ఖాతాదారులు భీమా చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నగునూరి శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసి గురుకులాలలో సమ్మర్ క్యాంపు రద్దు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :




మహత్మ జ్యోతిబాపులే బీసి గురుకుల పాఠశాలలో సమ్మర్ క్యాంపుల పేరిట విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని వెంటనే సమ్మర్ క్యాంపు రద్దు చేయాలని యూటిఎఫ్ నాయకుడు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో యూటిఎఫ్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమం పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. సమ్మర్ క్యాంపుల పేరిట వేసవి సెలవుల్లో కూడా క్లాసులు నిర్వహించడం సరికాదని, వేసవి సెలవులు విద్యార్థుల ఒత్తిడిన తగ్గించి మానసిక ఉల్లాసము కొరకు వినియోగించేలా చూడాలని మండే ఎండలలో ప్రతికూల వాతావరణంలో సమ్మర్ క్యాంపుల పేరిట తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందు రామ్, నాయకులు హేమంత్ షిండే, రమేష్ మరియు వినోద్, చంద్రయ్య, రాధిక, శ్యాం, సంతోష్, రమేష్, లింగయ్య, కొండయ్య, గజానంద్, తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడిగా గుర్తుంటారు

## -మీ సేవలు అభినందనీయం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో చేసే అభివృద్ధి కాకుండా తన తవంతుగా కోనేరు చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన వంతు సేవ చేయడం అభినం దనీయమని ఆలేరు కొలనుపాక రోడ్డు శ్రీమాతా పిత్ర గోశాల గో క్షేత్రం పంచాంగ కర్త నిర్వాహకులు బిందు మాధవ శర్మ,పులి సీతా రాం శర్మ మంగళ వారం కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న కోనేరు నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి సేవలను అభినందించారు. వారి వెంట శివ మల్లన్న ఆలయ అధ్యక్షులు ఇందారపు రాజేశ్వర్ శర్మ, కిషోర్ శర్మ, జ్యోతిష్ శర్మ ఉన్నారు.



# కాగజ్‌నగర్‌లో కొనసాగుతున్న ఐకేపి వీఓఏల సమ్మె

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని శ్రీ చైతన్య మండల సమైక్య కేంద్రం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న ఐకేపి వీఓఏల నిరవధిక సమ్మె కొనసాగుతుంది.ఈ సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షుడు ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఐకేపి వీఓఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించడంతో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిశెట్టి శ్రీనివాస్, వనిత,గీత, వినోద్, సధ్య, అత, ధన్‌రాజ్, అంకయ్య, అలిత, పురుషోత్తం, లక్ష్మి, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్ల పంపిణి

బెజ్జూర్ ,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని మర్తిడి గ్రామంలో మంగళవారం ముస్లీం కుంటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కిట్లను కోఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రజలంది సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని వారన్నారు. అన్ని కులాల, అన్ని మతాలు, అన్ని వర్గాలకు సమ ప్రధాన్యాన్ని ఇస్తూ అందరి అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గురజాల వెంకటేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అజీమ్‌ఖాన్, బొర్కుట్ తులసిరామ్, దుపం శ్రీను, దుర్గయ్య, మల్లేష్, గోమాస నారాయణ, పాల్గొన్నారు.



# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## కాగజ్‌నగర్‌లో నలుగురికి కరోనా పాజిటివ్

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :

పట్టణంలోని మహత్మా జ్యోతిబాపులే పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. విద్యార్థులు గత నాలుగు రోజులుగా జలుబు, జ్వరంతో ఉండగా వారిని పాఠశాల ప్రిన్సిపల్ మంగ ఆదేశాల మేరకు ఆసుపత్రిలో చికిత్స చేయించగా అనుమానంతో వైద్యులు కరోనా పరీక్షలు నిర్వహించగా ఆ నలుగురు విద్యార్థులకు పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. విద్యార్థులను వారి గృహాలకు పంపించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంగ తెలిపారు.

## ఈద్గా పనులను పరిశీలించిన తహసీల్దార్

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద పారిశుధ్య పనుల, తదితర ఏర్పాట్లను సిర్పూర్(టి) తహసీల్దార్ రియాజ్‌అలీ మంగళవారం పర్యవేక్షించారు. ముస్లీం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రెండు ఈద్గాల వద్ద టెంట్లు, త్రాగునీటి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ సయ్యద్ కిజర్ హుస్సేన్, ఈఓ కృష్ణమూర్తి, వార్డు సభ్యులు ఇఫ్తాత్ హుస్సేన్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు సబ్సీడి రుణాలు మంజూరు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



జిల్లాలో అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం సబ్సీడి రుణాలు మంజూరు చేయాలని యువ నాయకులు ఆవిడపు ప్రణయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసి నిరుద్యోగ యువకులకు 2018లో దాదాపు 4000 మంది నిరుద్యోగులు బీసి సబ్సీడి రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా అందులో కేవలం 529 మందికి మాత్రమే రుణం అందించారని మిగితా వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడితో కూడిన రుణాలను జిల్లాలోని నిరుద్యోగులకు అందజేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు గడ్డల ప్రణయ్‌కుమార్, సైదం నాగరాజు, పిప్రే సాయి, గడ్డల కరణ్, ఆడె సాగర్, దాడి సాగర్, ఆవిడపు తరుణ్, సాయి,చరణ్, తదితరులు ఉన్నారు.

## బేగంపేటలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

మంథని,(రామగిరి) - ప్రభాతవార్త

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో రేణుకా ఎల్లమ్మ బోనాలను గౌడ కులస్థుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పుచప్పుళ్లతో తాటివనంలో ఉన్న అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు, పిల్లాపాపలు చల్లగా ఉండాలని, కరువుకాటకాలు రాకుండ ఉండాలని వారు వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర పద్మశంకర్‌గౌడ్, ఎంపిటిసి మారగోని కరుణ కుమారస్వామిగౌడ్, గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, వేముల కొమురయ్యగౌడ్, బిటుకు కొమురయ్య, తాడూరి లాలయ్యగౌడ్‌తో పాటు గౌడ కులస్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ఎమ్మెల్యే విఫలం

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**

బేల, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎమ్మెల్యే జోగురామన్న పూర్తిగా విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి ఆరోపించారు. మంగళవారం ప్రజా సమస్యలపై పోరాటానికి వస్తున్నా మీ అడవడుచుగా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొబ్బాయి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో అభివృద్ధి కేవలం ప్రకటనలకే పరిమితమైం దన్నారు. కొబ్బాయి గ్రామంలో ప్రజలకు కనీస వసతులు లేవని, గ్రామంలో పీహెచ్‌సీ నిర్మాణం పూర్తయిన ఇప్పటి వరకు దాన్ని ప్రారంభించలేదన్నారు. గ్రామంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ అందలేదని, రైతులకు రుణామాఫీ జరగలేదని ఆరోపించారు. జోగురామన్న ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సారించాలని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దత్త నిక్కం, జీవన్, ప్రమోద్‌రెడ్డి, సందీప్, గటిక క్రాంతి కుమార్, సంతోష్, ప్రశాంత్, శివకిరణ్ పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**-ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు**

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్‌లు అన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. నెన్నెల మండలం జంగల్ పేట్ గ్రామానికి చెందిన ఎం. శ్రీదేవి తనకు ఉపాధి కల్పించాలని, భీంపూర్ మండలంలోని వదూర్ గ్రామానికి చెందిన అయ్యు టెంట్ హౌజ్ కోసం లోన్ మంజూరు చేయాలని, ఉట్నూర్ మండలంలోని చొప్పని కుంట గ్రామానికి చెందిన టేకం తుకారాం గ్రామానికి చెందిన మోతుబాయి గిరివికాసం పథకం కింద బోర్వెల్ మంజూరు చేయాలని కోరారు. పింఛన్లు, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు సర్పంచారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఓఎస్డీ కిష్టయ్య, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏవో రాంబాయి, జేడీఎం నాగభూషన్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ చదరంగంలో యువత పాపులు కావద్దు

**- సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాజకీయ చదరంగంలో యువత పాపులు కావద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. మంగళవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నీరుగార్చే కుట్రలో భాగామే అల్లర్లు సృష్టి అని స్పష్టం చేశారు. అంబేద్కర్ భావజాలం నచ్చని మనువాద బీజేపీ నాయకుల హస్తం దాగి ఉందని తేటతెల్లం అయ్యిందన్నారు. యువత వారి రెచ్చగొట్టే మాటలను నమ్మి బలి పశువులు కావద్దని ఆయన హితవు పలికారు. బీజేపీ ఎంపీని జిల్లా ప్రజలు గెలిపించినందున బీజేపీ పార్టీ జిల్లా అభివృద్ధిపైనా దృష్టి సారించాలని కోరారు. పట్టణానికి ఇప్పటి వరకు ఒక కొత్త పరిశ్రమను తీసుకు రాలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదన్నారు. ఖాయిలా పడ్డ సీసీఐని తెరిపించపోగా తుక్కు కింద అమ్మెయ్యాలని చూస్తున్నారని ఆరోపిం చారు. ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వే లైన్ కలగానే మిగిలిందన్నారు. విమానమం ఏర్పాటు నిర్లక్ష్యానికి గురవుతుందన్నారు. పేదలు తినే నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేద మధ్యతరగతి ప్రజలు తినలేని కొనలేని స్థితిలోకి నెట్టేవేయ బడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరిం చాల్సిన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలు మధ్య వైషమ్యాలు సృష్టించి ప్రజల దృష్టిని మళ్లించే పని చేస్తుంద న్నారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, అన్నమొళ్ల కిరణ్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఎం. గంగన్న, ఆర్. సురేందర్, ఆర్. మంజూల తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-బీఆర్‌ఎస్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్**

బోథ్, ప్రభాతవార్త:



బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని బీఆర్‌ఎస్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం బోథ్ నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2001లో టీఆర్‌ఎస్ ఉద్యమ పార్టీగా ఏర్పడి 14 ఏళ్ల పాటు ఎన్నో ఉద్యమాలు చేసి, త్యాగాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక రాజకీయ పార్టీగా రూపాంతరం చెందిందన్నారు. వరుసగా రెండుసార్లు అధికారం చేపట్టి దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన పార్టీ జాతీయ పార్టీగా మారిన తర్వాత మొదటిసారిగా వస్తున్న నాటి టీఆర్‌ఎస్ నేటి బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గులాబీ జెండాని ఆవిష్కరించాలని ఆదేశించారన్నారు. దీనికి అనుగుణంగా బోథ్ నియోజక వర్గంలోని తొమ్మిది మండలాలలో ప్రతి గ్రామంలో పార్టీ జెండాని ఆవిష్కరించాలన్నారు. అలాగే గ్రామాలలో బీఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్నటువంటి అన్ని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి దాదాపు 2500 మందితో నియోజక వర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్‌యాదవ్, మండల కన్వీనర్, ఏఎంసీ చైర్మన్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ వార్త**

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ మాతృమూర్తి లక్ష్మీబాయి ఇటీవల మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్‌జాదవ్ దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైరంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ మహేశ్, మోహన్ యాదవ్, సూరజ్, రఘునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు నాణ్యతగా పని చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



డొంగర్ గావ్ గ్రామ పంచాయతీ పరిధిలోని భీంజి తండా గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను పంచాయతీ కార్యదర్శి జాదవ్ హితేష్ పరిశీలించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి మంగళవారం ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ఉదయం పూట త్వరగా వచ్చి తమ పనులను ముగించుకోవాలన్నారు. ఉపాధి హామీ కార్మికులు నాణ్యతగా పని చేసి మంచి ఉపాధి పొందాలన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మెస్రం ధర్ము, సీనియర్ మెట్లు జాదవ్ ధనరాజ్, చౌహాన్, అంకుష్, అర్జున్, ఉపాధి హామీ కార్మికులు ఉన్నారు.

## నూతన డీపీఆర్‌ఓను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్

**-డీపీఆర్‌ఓను సన్మానించిన జర్నలిస్టులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎల్చల విష్ణువర్ధన్‌ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంగళవారం డీపీఆర్‌ఓ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. సంఘం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. డీపీఆర్‌ఓను కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెడపట్ల సురేష్, షేక్ మోయిన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రొడ్డ దేవిదాస్, జర్నలిస్టులు దేవేందర్, సుధాకర్, ఎండీ రఫీ, సంద సురేష్, రాజేశ్, సుభాష్, అరుణ్ రెడ్డి, కిరణ్‌రెడ్డి, రాజన్న, గాజరి శ్రీకాంత్, అమీమ్, షరీఫ్, నవీన్ పాల్గొన్నారు.

## కోనరావుపేట, వేములవాడ మండలాలను సస్యశ్యామలం చేయనున్న మల్కపేట రిజర్వాయర్

- 504 కోట్ల మల్కపేట పనులు, 163 కోట్ల నిమ్మపల్లి స్థిరీకరణ !
- ఎగ్లాసుపూర్, శివంగలపల్లి, మర్రిమడ్ల లిఫ్ట్ పనుల పురోగతి !
- అతి త్వరలో సీఎంతో ప్రారంభానికి సన్నాహాలు..
- శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :** మల్కపేట రిజర్వాయర్‌తో కోనరావుపేట, వేములవాడ మండలాలు సస్యశ్యామలం కానున్నాయని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం ప్యాకేజీ 9 మల్కపేట రిజర్వాయర్ వద్ద వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి వేములవాడ మండలం చంద్రగిరి, జయవరం, లింగంపల్లి, మారుపాక, తిప్పాపురంలలో 5,601 ఎకరాలు, కోనరావుపేట మండలం ధర్మారం, కనగర్తి, కొలనూరు, పల్లిమక్త, మల్కపేట, మర్తనపేట, నాగారం, నిజామాబాద్, రామన్నపేట, సుద్దాలలో 25,694 ఎకరాలకు కొత్త ఆయకట్టు మరియు స్థిరీకరణ పనుల పురోగతిపై నేడు శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఇంజనీర్ ఇన్ ఛీఫ్ ఎన్.వెంకటేశ్వర్లు, కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు, ప్యాకేజీ 9 ఈఈ శ్రీనివాస్‌రెడ్డితో సుధీర్ఘంగా చర్చించారు. వచ్చే 40 రోజుల్లో పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

## సిపిఆర్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందికి కరీంనగర్ పట్టణంలోని మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం సిపిఆర్‌ఐ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ అక్షయ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ఎలా నిర్వహించాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ అక్షయరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సడెన్ హార్ట్ ఎటాక్‌లు రావడం ద్వారా ఎంతోమంది చనిపోతున్నారని అలాంటి వారిని రక్షించేందుకు సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన ఉంటే ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. కరోనా తర్వాత చిన్న వయస్సు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయని, గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏదీ లేదని, మన చుట్టుపక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారమిస్తూ వాహనం వచ్చే పది నిమిషాల వరకు సిపిఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు జీవితాన్ని కుటుంబాన్ని కాపాడగలిగిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మహేష్‌రావు, వైద్యురాలు దీప్తి, ఆసుపత్రి సిబ్బంది, మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ విభాగం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మా స్థలం మాకు ఇప్పించాలి

### - తహసీల్దార్‌కు ఎస్సీ కాలనీ వాసుల వినతి

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



మా స్థలం మాకు ఇప్పించాలని కోరుతూ గంభీరావుపేట మండలం నాగంపేట ఎస్సీ కాలనీ వాసులు మంగళవారం తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. స్థానిక మూడెకరాల 20 గుంటల భూమి సర్వే నిర్వహించి తమకు కేటాయించాలని కోరారు. ఇట్టి విషయమై సర్వేయర్ సైతం విన్నవించినట్లు తహసీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెరుగు నాగభూషణంతో పాటు ఎస్సీ కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని బాలమల్లు పల్లె గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగుతో ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వైద్య పరీక్షలు చేసుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి లతా తిరుపతిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ ద్వారా రాంరెడ్డిపల్లె రోడ్డులో గల సోలార్ ప్లాంట్ వద్ద డంపు చేసి అక్కడి నుండి మినీ టిప్పర్ ద్వారా సిద్దిపేటకు ఇసుకను తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి ముస్తాబాద్ పోలీసులతో కలిసి తెల్లవారుజామున రెండు గంటల సమయంలో రాంరెడ్డిపల్లె గ్రామ శివారులో గల సోలార్ ప్లాంట్ వద్ద ఇసుకను లోడ్ చేసి సిద్దిపేటకు తరలించుకటు సిద్దంగా ఉన్న మినీ టిప్పర్, ట్రాక్టర్, ఇసుక లోడ్ చేయడానికి వాడిన ట్రాక్టర్ డోజర్‌ను స్వాధీన పరుచుకుని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న భూక్య గురుభాయి, కోదాటి రజనీకాంత్, ఆలకుంట నవీన్, మూడపల్లి రాజు అనే నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని, ఇసుక అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ మారుతి వెంట టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, అక్షర్, మహిపాల్, శ్రీనివాస్, విజయ్, సారథితో పాటు ముస్తాబాద్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కారు, లారీ ఢీ...

### - తప్పిన ప్రమాదం

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి గ్రామ శివారులో కారు లారీ ఢీకొన్న సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బద్దెనపల్లి నుండి సిరిసిల్లకు వెళ్తున్న లారీని కారు అతివేగంగా ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు కుడిభాగం దెబ్బతిన్నది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇంటి ఇంటికి అందజేసిన ఎంపిపి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో కాసారపు అరుణ ఐలయ్య కుమార్తె జ్యోతి వివాహం అయినందున వారికి అలాగే పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో పిట్టల పద్మ కు తల 100116 రూపాయల చెక్కును ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సూచన మేరకు ఇంటి ఇంటికి వెళ్ళి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. అదే విధంగా మంగళవారం హరిపురం, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలుపాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, మండల నాయకులు ఆకుల మహేందర్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చిన్నస్వామి, పోతుగంటి రాజు, పోశెట్టి, మధు, రవి కుమార్, మహేందర్ రెడ్డి, రవి, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య పరిశుభ్రత పట్ల అవగాహన

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆచార్యఫౌండేషన్ ద్వారా నిర్వహించిన శానిటరీ నాపికిన్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొని ఆరోగ్య పరిశుభ్రత పట్ల చైతన్యం కలిగించే సామాజిక కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామీణ బాలికలకు ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్న ఆచార్య ఫౌండేషన్ కృషి అభినందనీయమని అన్నారు. పాఠశాల అభివృద్ధి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... బాలికలు నేడు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ప్రదానంగా ఆరోగ్యం పట్ల జాగ్రత వహించి, మానసిక ప్రశాంతకు ఒత్తిడి లేకుండా జీవన విధానం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుని శారద మాట్లాడుతూ.... బాలికలు శారీరకంగా ఆరోగ్యంతో ఉండటానికి ప్రతినిత్యం వ్యాయామం సాధన చేస్తూ మానసికంగా యోగ, ధ్యాన్యం చేయాలని కోరారు. ఆచార్య ఫౌండేషన్ సంస్థ చేపడుతున్న ఆరోగ్య సామాజిక అవగాహన కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత వలన పలు వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ జవ్వాజీ రాజేష్, కొమిరిశెట్టి రమేష్, ఖాజ అలీముద్దీన్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై అవగాహన

**గోదావరిఖని, ప్రభాతవార్త.** వేసవి కాలంలో ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని ఆవరణలో కార్మికులకు సింగరేణి ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ తగిలినప్పుడు ప్రథమ చికిత్స గురించి వివరించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రామస్వామి, సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ మెనేజర్ మాధవ రెడ్డి, టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ డి.నర్సయ్య, సంక్షేమాధికారి డి.గణేష్, ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈనెల 21వ తేదిన లోకేశ్వరంలో ఆత్మీయ సమ్మేళనం

లోకేశ్వరం, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండల కేంద్రంలో ఈనెల 21వ తేదిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు హాజరవుతున్నారని మాజీ జిల్లా జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేశ్వరంలో మంగళవారం రోజు పొట్‌పెల్లి, బాగాపూర్, మన్మద్ గ్రామాల



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారకు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే బైక్ ర్యాలీలో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని తెలియజేశారు. అలాగే మండలంలోని రాజురా గ్రామంలో సబ్‌స్టేషన్ పనులను ప్రారంభించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కపిల్ సర్పంచ్ ముత్తాగౌడ్, ఎంపిటిసి నర్సవ్వ, పోతన్న, ఉప సర్పంచ్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు ఎస్టీసెల్ అధ్యక్షులు నమూల్ల భోజన్న, డైరెక్టర్ శ్రీనివాస్, కాజా పాషా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెత్తుటి దుర్ఘటనకు 42 ఏండ్లు





**-రేపు ఆదివాసీ అమరవీరుల వర్ధంతి**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఏప్రిల్ 20న ఆదివాసుల గుండెలను చీల్చిన దినంగా, అమాయక ఆదివాసులు ప్రాణాలకు బలి అయిన ఇంద్రవెల్లి నెత్తుటి జ్ఞాపకంగా అమరవీరుల స్తూపం నిర్మించారు. 1981 ఏప్రిల్ 20న తాము సాగు చేస్తున్న భూములకు పట్టాలు, మద్దతు ధర కల్పించాలని, అమ్మకం దారుల పెత్తనం తగ్గాలన్నే డిమాండ్‌తో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అనాడు ఇంద్రవెల్లిలో సభ నిర్వహించారు. ముందుగా ఆ సభను ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆదివాసుల జన సమీకరణ స్పందనను చూసి అడ్డుకునేందుకు ఆ సభను 144 సెక్షన్ విధించి నిషేధించింది. ఈవిషయం ఆదివాసులకు తెలియక వేలాదిగా చీమలు దండుగా కదాలారు. అప్పటికే భారీగా తండోప్ప తండోలుగా వచ్చారు. ఓ ఆదివాసీ మహి ళపై కానిస్టేబుల్ అనుచితంగా ప్రవర్తించడంతో పరస్పర దాడులకు దారి తీసింది. అమాయక ఆది వాసులకు ఈవిషయం తెలియక ఇంద్రవెల్లి సభకు వేలాదిగా వస్తున్న ఆదివా సులపై పోలీసులు తూటాల వర్షం కురి పించారు. వెంటాడి మరి పిట్టలను కాల్చునట్లు కాల్చారు. కొన్ని వందల మందిని కాల్చి చంపారు.ఈ కాల్పుల్లో ఆదివాసీల గాయాలపాలై తాగడానికి నీరు దొరకక వందల మంది ప్రాణాలు విడిచారు. ఈ కాల్పుల్లో వందలాది మంది చనిపోయిన ప్రభుత్వం మాత్రం 13 మంది చనిపోయినట్లు ప్రకటించింది. తెలంగాణ చరిత్రలో ఇంద్రవెల్లి దుర్ఘటన మరో జలియన్ వాలా బాగ్ గోండు జాతి గుండెల్లో మాయని గాయంగా మారింది. నాటి జ్ఞాపకాలు గోండుల గుండెల్లో తీరని జ్వాలలుగా రగులుతూనే ఉన్నాయి. నాడు ఆదివాసుల అసువులు బాశారు. నేటికీ వారి ఆశయం ఇంకా నెరవేరలేదు. ఈ దుర్ఘటనన జరిగి 42 ఏండ్లు గడుస్తున్నా ఆదివాసుల బతుకులు అలాగే ఉన్నాయి. పోడు భూములకు పట్టలు రాక అడవిలో అటవీ ఉత్పత్తిలు తీసుకురానీయకుండా అటవీ శాఖ అధికారులు అమాయక ఆదివాసులపైన కేసులు బనాయిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు
# మంజూరు చేయాలి

**-టీడబ్ల్యుజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు తోట్ల మల్లేష్, గోపతి సత్తయ్య**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త




అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల సాధన కోసం మంగళవారం టీడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఆయా యాజమాన్యాలు ఇచ్చే చాలీ చాలని వేతనాలతో దర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. కనీసం ఇండ్లు కూడా లేక అద్దె కట్టలేని పరిస్థితుల్లో జర్నలిస్టులున్నారన్నారు. జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తెలంగాణ ఏర్పడ్డాక జర్నలిస్టులకు మొండి చేయి చూపిందన్నారు. ఇతర జిల్లాలలో ఇప్పటికే ఇళ్ళ స్థలాలు కేటాయించింది కానీ మంచిర్యాల జిల్లాలో అటువంటి చర్యలు కానరావడం లేదన్నారు. ఈ సమస్యలపై దశల వారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తాము, మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం, రాబోవు రోజుల్లో రిలే నిరాహార దాక్షలు చేపాడతామని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సాగర్, మధుసూదన్,లక్ష్మణ్, జాడి వెంకట్, శ్రీనివాస్, రాజ బానయ్య, భవిష్యత్‌లు పాల్గొన్నారు.

## బీసి గురుకుల పాఠశాలలో సమ్మర్ క్యాంపులను రద్దు చేయాలి

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి**

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



టీఎస్ యూటీఎఫ్ గురుకుల రాష్ట్ర సబ్ కమిటి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసి గురుకుల పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపటట్టం జరిగింది. ఈ సదర్భంగా టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాలల్లో 18 రోజుల పాటు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో ఉపాధ్యాయుల విల్లింగ్ తీసుకుని నిర్వహించాలని లేని పక్షంలో రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సంవత్సరకాలం వారు పని ఒత్తిడి అధిక భారం కూడా ఆలోచించకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా కృషిచేశారని కనీసం వేసవి సెలవులలో అయిన వారి కుటుంబాలతో గడిపే విధంగా ఉండాలి కాబడ్డి విల్గింగ్ ఉన్న ఉపాధ్యాయులను క్యాంపులకు అలట్ చేస్తూ వారికి ఆర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహిపాల్, మండల బాధ్యులు హేమవాణి, నంద, సోనిలాల్, ఆనంద్, గురుకుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవయ్య కాలనీలో అదనపు కలెక్టర్ పర్యటన

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డు నెం.7 సంజీవయ్య కాలనీలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే వర్షాకాలంలో మేయిన్ డ్రైనేజి వాటర్ ఎటువైపు వెళ్తుందని శానిటేషన్ సమస్యలు లేకుండా కూడాలని, ప్రజలు మున్సిపల్ చెత్త బండిలోనే చెత్తను వేయాలని, తడి, పొడి చెత్త వేరుగా చేసి వచ్చిన వాహనంలో వేయాలని సూచించారు. స్లాటర్ హౌజ్ సమస్య అక్కడ ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దవల్సిందిగా వార్డు కౌన్సిలర్ ఎల్లేష్ అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్లాటర్ హౌజ్‌ను సందర్శించి ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని అదే విధంగా శానిటేషన్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమీషనర్ అంజయ్యను ఆదేశించారు. సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు,పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో
# అవగాహన సదస్సు

నిర్మల్, ప్రభాతవార్త :



అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున పలు ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా వాటినుంచి మనం రక్షించుకోవాలో ఈ అవగాహనలో అగ్నిమాపక శాఖ అధికారి ఎస్ఎఫ్ఓ జైత్రం అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని మయూరి హోటల్, ఇండియన్ గ్యాస్ ఆఫీసులో, అలాగే నిర్మల్ జిల్లా కేంద్రంలోని జిన్నింగ్ ఇండస్ట్రీలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు మనము ప్రమాదం నుంచి మన పరిసరాలలో ఉన్నటువంటి పరికరాలతో ఏ విధంగా వాటిని ఉపయోగించి మనము రక్షించుకోవాలో తెలియజేయడం జరిగింది. అగ్ని ప్రమాదం జరుగకుండా ముందు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో కూడా ఎస్ఎఫ్ఓ జైత్రం లీడింగ్ ఫైర్‌మ్యాన్ అశోక్‌కుమార్, డిఓపి హుస్సేన్, ఫైర్‌మాన్ అజయ్ కుమార్, అరుణ్ కుమార్, జిన్నింగ్ ఫ్యాక్టరీ కూలీలు, యాజమాన్యం, హోటల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అగ్నిమాపక సిబ్బందికి అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధికి
# ప్రభుత్వం పెద్దపీట

**-మంచిర్యాల శాసనసభ్యులు దివాకర్ రావు**

దండేపల్లి, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు పాఠశాలల పక్క భవన నిర్మాణాల కోసమే ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభించిందని అందుకోసం ప్రభుత్వం అత్యధిక నిధులు మంజూరు చేస్తుందని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంగళ వారం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో 92లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం కన్నేపల్లి, నంబాల, ద్వారక, ధర్మ రావు పేట, పెద్దంపేట, కొత్తమామిడిపల్లి గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసర్తి అనిలన, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ మోట పలుకుల గురువయ్య, వెంకటాపూర్, గూడెం సహకార సంఘం అధ్యక్షులు కసనగోట్టు లింగన్న, బెడద సురేష్, కొర్విచెల్మ ఎంపీటీసీ ముత్తె రాజన్న, మాజీ ఎంపీపీ బండారి మల్లేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకుఉల, నలిమెల మహేష్, పత్తిపాక సంతోష్, బొమ్మెన మహేష్ పాల్గొన్నారు.